డెంగీపై అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

డెంగీ వ్యాధి పట్ల ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి, అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా అధికారి ఎన్.వెంకటేశ్వరరావు సూచించారు. భీమనపల్లి పిహెచ్‌సి పరిధిలోని భట్టుపాలెంలో 65 ఏళ్ల వృద్ధునికి డెంగీ నిర్ధారణ కావడంతో ఆ ప్రాంతాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ కె.విష్ణు ప్రియ, సిబ్బందికి పలు సూచనలు చేశారు. గ్రామంలో మూడు బృందాలు ఏర్పాటు చేసి ఫీవర్ సర్వే చేశారు. అలాగే ఎంపిడిఒ డి.కృష్ణ కూడా గ్రామాన్ని సందర్శించి ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రం తో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. ఏ జ్వరం వచ్చినప్పటికీ అశ్రద్ధ చేయకుండా పిహెచ్‌సికి వెళ్లి వైద్య పరీక్షలు చేసుకోవాలని సూచించారు. యూనిట్ ఆఫీసర్ పి.రాజ్ కుమార్, ఆరోగ్య విస్తరణాధికారి ఆర్.రామకృష్ణ, పర్యవేక్షకులు సత్యవతి, శ్రీవల్లి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

చాలీచాలని బస్సులు

- పెరిగిన మహిళా ప్రయాణికులు
- ఇక్కట్లు గురవుతున్న విద్యార్థులు, వృద్ధులు

ప్రజాశక్తి - రామచంద్రపురం

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలలో భాగంగా మహిళలకు ఆగస్టు 15 స్త్రీ శక్తి పథకం పేరుతో ఉచిత బస్సు పథకాన్ని అమలు చేశారు. అయితే ఉచిత బస్సు ప్రయాణాలు రోజురోజుకూ పెరిగి బస్టాండ్‌లు, మెయిన్ రోడ్లు మహిళా ప్రయాణికులతో కిక్కిరిసిపోతున్నాయి. దీంతో బస్సులు మాత్రం చాలడం లేదు. దీంతో ఉదయం చదువుకునే విద్యార్థులకు, వృద్ధులకు ఖాళీలేని బస్సుల్లో ప్రయాణం చేసి వెళ్లాలంటే ఇబ్బందులు తప్పడం లేదు. మరోవైపు విపరీతంగా పెరిగిన రద్దీతో మహిళా ప్రయాణికులు పలువురు కొట్టుకోవడం, తిట్టుకోవడం వంటి సంఘటనలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. దీంతో ఈ పథకం పలు విమర్శలకు తావిస్తోంది. రామచంద్రపురం డిపోలో 38 బస్సులు డిపో కలిగి ఉంది. దీంతోపాటుగా 17 బస్సులను అద్దెకు తీసుకుని తిప్పుతోంది మొత్తం 55 బస్సులు రామచంద్రపురం డిపోలో తిరుగుతున్నాయి. విపరీతంగా పెరిగిన ప్రయాణికులకు ఈ బస్సులు సరిపోవడం లేదు. దీంతో గంటల తరబడి బస్టాండ్లలో మహిళలు, విద్యార్థులు, వృద్ధులు బస్సుల కోసం వేసి చూడాల్సిన పరిస్థితి. ప్రయాణికులకు సరిపడా బస్సులను ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం విఫలం కావడంతో క్షేత్రస్థాయిలో ఈ పథకం వల్ల పలు ఇబ్బందులు తప్పడం లేదని విద్యార్థులు, వృద్ధులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒక్క రామచంద్రపురం డిపోలోనే మరో 30 బస్సులు అవసరం ఉంటుందని డిపో మేనేజర్ తెలియజేస్తున్నారు. ఒకడిపోకే 30 బస్సులు అదనంగా కావలసి వస్తే ఇక రాష్ట్రవ్యాప్తంగా ఎన్ని బస్సులు అవసరం అవుతాయి అనేది అధికారులు అంచనా వేయాల్సి ఉంది.

ప్రభుత్వ సహాయం అరకొర

రాష్ట్ర ప్రభుత్వం స్త్రీ శక్తి పథకం కింద ప్రతి నెలా రూ.150 కోట్లు విడుదల చేస్తుంది. అయితే నిత్యం ప్రయాణిస్తున్న ప్రయాణికులకు ఇది సగం కూడా సరిపోని పరిస్థితి నెలకొని ఉంది. పెరుగుతున్న ప్రయాణికులతో పాటు ఆర్‌టిసి అదనపు ట్రిప్పులు తిప్పినప్పటికీ ఖర్చులు పెరుగుతున్నాయి తప్ప ఆదాయం సరిపడా లేదు. దీంతో భవిష్యత్తులో ఆర్‌టిసి సంస్థకు ఇది ఒక సవాల్ గా మారనుంది.

డ్రైవర్లకు కండక్టర్లకు పెరుగుతున్న ఒత్తిడి

నిత్యం 60 మంది ప్రయాణించాల్సిన బస్సుల్లో 100 నుంచి 120 వరకు ప్రయాణికులు పెరిగిపోవడంతో కండక్టర్లకు, డ్రైవర్లకు ఇది పెద్ద తలనొప్పిగా తయారైంది. ఇక ప్రయాణికులు అధికంగా ఉండి డ్రైవర్లు బస్సు ఆపకపోతే వారిపై భౌతిక దాడులకు దిగటం, కేసులు పెట్టడం వంటి పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. దీంతో ఈ పథకం వచ్చిన తర్వాత కండక్టర్లు, డ్రైవర్లు ఇబ్బందులు తప్పడం లేదు. అదనంగా పనిచేస్తున్న అదనపు ట్రిప్పులు నిర్వహిస్తున్నా పని భారం పెరిగింది గాని కండక్టర్లకు, డ్రైవర్లకు అదనపు ఆదాయం మాత్రం పెరగలేదు. దీంతో వారంతా కష్టపడినా ఫలితం లేదని మదనపడుతున్నారు.

బస్సుల కోసం వేచి చూస్తున్న మహిళలు

డిపో మేనేజర్ వివరణ

దీనిపై రామచంద్రపురం డిపో మేనేజర్ పేపకాయల భాస్కరరావు ను వివరణ కోరగా శ్రీ శక్తి పథకం అమలు చేస్తున్నప్పటి నుంచి ఆర్‌టిసి డిపో నుంచి అదనపు ట్రిప్పులు ఏర్పాటు చేసి సర్వీసులు పెంచామన్నారు. అదనంగా డిపోకు మరో 30 బస్సులు అవసరం అవుతాయని ఉన్నత అధికారులకు తెలియజేశానన్నారు. అదే విధంగా ప్రయాణికుల సౌకర్యం అనేక కార్యక్రమాలు చేపట్టామని మంచినీరు, అదనపు బల్లలు వంటివి ఏర్పాటు చేశామన్నారు. అదనపు బస్సులపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని ఆయన 'ప్రజాశక్తి'కి వివరించారు.

సరిపడా బస్సులు లేవు

స్త్రీ శక్తి పథకంతో మహిళల ప్రయాణికులు విపరీతంగా పెరిగినా దీనికి సరిపడా బస్సులు లేకపోవడంతో డ్రైవర్లు కండక్టర్లపై తీవ్ర ఒత్తిడి పెరుగుతుందని. వెంటనే బస్సులు ఏర్పాటుచేయాలని ఆర్‌టిసి యూనియన్ నాయకులు పిఎస్‌పి.రావు విజ్ఞప్తి చేశారు.

అదనపు బస్సులు ఏర్పాటు చేయాలని నిరసన

ఆర్‌టిసి బస్సుల్లో డ్రైవర్లకు, కండక్టర్లకు పెరిగిన పని ఒత్తిడి తగ్గించాలని, స్త్రీ శక్తి పథకం పథకంలో ప్రయాణికులు పెరిగినందున అదనపు బస్సులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఆర్‌టిసి యునైటెడ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలు పరిమితికి మించి బస్సుల్లో ప్రయాణిస్తున్నారని అనాగ్రఉ. దీనివల్ల పలు ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. బస్సులకి డోర్లు లేకపోవడం మరింత ప్రమాదాలకు కారణం అవుతుందన్నారు. బస్సులకు డోర్లు ఏర్పాటు చేయాలని, అదనపు బస్సులు ఏర్పాటు చేయాలన్నారు. డబ్బులతో టిక్కెట్లు తీసుకునే వారికే టిక్కెట్లు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం, రాజమండ్రి మండపేట, యూనియన్ నాయకులు కండక్టర్లు డ్రైవర్లు పాల్గొన్నారు.

రామచంద్రపురం డిపో ముందు కార్మిక సంఘాల నిరసన

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సిఐటియు నాయకులు

మహాసభల విజయవంతానికి పిలుపు

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

విశాఖలో ఈ నెల 31 నుంచి వచ్చే ఏడాది జనవరి 4వ తేదీ వరకూ నిర్వహించే సిఐటియు 18వ అఖిలభారత మహాసభలను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు జి.దుర్గాప్రసాద్ పిలుపునిచ్చారు. గొల్లవిల్లిలో మంగళవారం సిఐటియు నాయకురాలు పి.గంగారత్నం అధ్యక్షతన సమావేశం నిర్వహించి సిఐటియు అఖిలభారత మహాసభల పోస్టర్లను ఆవిష్కరించారు. సిఐటియు జిల్లా అధ్యక్షుడు దుర్గారావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విధానాలు, కార్మిక, కర్షక, రైతు, ప్రజలపై పడుతున్న ప్రభావం, విద్యార్థి ఉద్యోగులు ప్రజా సమస్యలపై మహాసభలలో చర్చిస్తారన్నారు. ఈ సందర్భంగా భవిష్యత్ కార్యాచరణ పోరాటాలకు నాంది పలుకుతారని అన్నారు. అయిదో రోజు లక్షలాది మంది ప్రజలతో ప్రదర్శన బహిరంగ జరుగు తుందని సభలను విజయవంతం చేయాలరు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు జె.భద్రకాళి, కె.సుభాషిని, ఎం.బాల వేణి, ఎన్.ధనలక్ష్మి, డి.శైలజ, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల సంక్షేమానికి కృషి

కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్

ప్రజాశక్తి - అమలాపురం

వికలాంగులను సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ అన్నారురు. వికలాంగులు తాము ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమిస్తూ ఆత్మవిశ్వాసం ముందుకు సాగుతూ ప్రతిభను చాటుతున్నారనిఅ న్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు వికలాంగులకు గత నెల 29న స్థానిక జిఎంసి బాలయోగి స్టేడియం నందు బ్యాడ్మింటన్ క్యారమ్స్ చదరంగం వాలీబాల్ పోటీలలో విజేతలకు బహుమతులను బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగుల సామర్థ్యాలను ప్రశంసిస్తూ, వారికి సమాన అవకాశాలు, గౌరవం, సంక్షేమం కల్పించాలని అధికారులను ఆదేశించారు. వికలాంగులకు ఆర్‌టిసి బస్సులలో ఉచిత ప్రయాణ సౌలభ్యం స్థానిక సంస్థలు, కార్పొరేషన్లు, పబ్లిక్ సెక్టార్ సంస్థల్లో ప్రాతినిధ్యం కల్పించామన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసిలు మైనారిటీలకు అందినట్టు ఆర్థిక సబ్సిడీలు ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. క్రీడలు నిర్వహించడం ద్వారా క్రీడా ప్రతిభను చాటుతున్నారని అన్నారు. స్థానిక అంబేద్కర్ భవన్ నందు నిర్వహించిన ప్రపంచ వికలాంగు దినోత్సవంలో ఆర్‌డిఒ కె.మాధవి ప్రసంగిస్తూ వికలాంగులకుహౌసింగ్ ప్రాజెక్టుల్లో గ్రౌండ్ ఫ్లోర్ కేటాయించామని అన్నారు. వికలాంగ విద్యార్థులకు పెన్షన్ పంపిణీ చేస్తామన్నారు. వారి కోసం ప్రభుత్వాలు పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డిఎస్‌డిఒ రుద్ర, మెప్మా అధికారి పెంచలయ్య, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

బహుమతులు అందజేస్తున్న కలెక్టర్ మహేష్‌కుమార్

మహిళా సంఘాలకు అవగాహన

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

స్థానిక మహిళా శక్తి భవన్‌లో మహిళా స్వయం శక్తి సంఘాల సభ్యులకు, విఒఎలకు పవర్ ప్రజెంటేషన్ ద్వారా పలు అంశాలపై అవగాహన కల్పించారు. మహిళలకు ప్రభుత్వ ఉద్యోగం, పారిశ్రామికవేత్త, పిల్లలను మంచిగా చదివించడం, వివాహాలు చేయడం, గృహ నిర్మాణం, కుటుంబాన్ని ఆరోగ్యంగా ఉంచడం, సమాజంలో మంచి పేరు తెచ్చుకోవడం తదితర వంటి విషయాలపై మహిళలకు ఎపిఎం అయితాబత్తుల సురేంద్ర అవగాహన కల్పించారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

. అంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం గర్భిణులకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా వైద్యాధికారి డాక్టర్ పి.రత్నకుమారి ఆధ్వర్యంలో 25 మంది గర్భిణులను పరీక్షించి ఉచితంగా మందులను అందజేశారు. వారిలో ఒక్కరిని హైరిస్క్ గర్భిణి గా గుర్తించి కపిలేశ్వరపురం సిహెచ్‌సికి రిఫర్ చేసినట్లు తెలిపారు. డాక్టర్ రత్నకుమారి మాట్లాడుతూ గర్భిణులు చేయించుకోవాల్సిన హెల్త్ చెకప్ ప్రాముఖ్యత, వాక్సినేషన్, ప్రసవ ప్రణాళిక, ఆసుపత్రి ప్రసవం ప్రాముఖ్యత తదితర అంశాలను వివరించారు. కార్యక్రమంలో ఎంపిహెచ్ఇఒ జె.మల్లికార్జునుడు, డిప్యూటీ హెచ్ఇఒ బి.రామారావు, హెల్త్ సూపర్‌వైజర్ నాని బాబు, హెల్త్ విజిటర్ టి.మేరీ మణి, స్టాఫ్‌నర్స్ జె.బంగారు పాప, ల్యాబ్ టెక్నిషియన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు

ప్రజాశక్తి - రామచంద్రపురం

ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికగా ప్రజా దర్బార్ కార్యక్రమం ఆయన మంగళవారం నిర్వహించారు. మంత్రి క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వితంతు పింఛన్ కోరుతూ షేక్ మల్లికా బేగం అనే మహిళ మంత్రి సుభాష్‌కు అర్జీ సమర్పించారు. మంత్రి స్పందించి ఆమెకు రూ.4 వేల సాయం అందించి, పింఛను మంజూరు అయ్యే వరకు తానే పింఛన్ ఇస్తానని భరోసా ఇచ్చారు. కాజులూరుకు చెందిన కొప్పిరెడ్డి దుర్గాదేవి తన కుమారుడు కొప్పిరెడ్డి కుమార్ సూర్య గంగ ఆరోగ్య స్థితి బాగాలేదని అర్జీ అందజేశారు. ఆ మహిళకు రూ.5వేల సాయం అందజేశారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి పింఛన్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. మంత్రి సుభాష్ మాట్లాడుతూ ప్రతీ వారం ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకొని వాటి పరి ష్కారానికి వెంటనే చర్యలు చేపడతామని అన్నారు. ప్రజలు ముఖ్యం గా పింఛన్లు, రేషన్ కార్డులు వంటి పలు అంశాలపై వినతి పత్రా లు అందజేస్తు న్నారని అన్నారు. వాటిని పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటు న్నామని అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు కాకినాడ రామారావు, రామచంద్ర పురం, కాజులూ రు, కె.గంగవరం మండలాల టిడిపి అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనుబాబు, మేడిశెట్టి రవి కుమార్, చవ్వాకుల నారాయణమూర్తి, స్వచ్ఛ ఆంధ్ర డైరెక్టర్ సలాది రమేష్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి సుభాష్

వెంకన్న సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

కమ్యూనిస్టు పార్టీ నాయకులు జిత్తుక వెంకన్న ప్రజలకు సేవలు ప్రశంసనీయమని ఎంపిడిఒ హెచ్.భానోజీరావు, ఎంఇఒ కె.తాతారావు, స్థానిక సిహెచ్ వైద్యాధికారిని డాక్టర్ శ్రావణి అన్నారు. మంగళవారంకపిలేశ్వరపురంలో జిత్తుక వెంకన్న చారిటబుల్ మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షులు జిత్తుక మల్లికార్జునుడు అధ్యక్షతన నిర్వహించిన వెంకన్న 23వ వర్ధంతి సభలో వారు పాల్గొన్నారు.సామాజిక కార్యకర్త పెద్దింశెట్టి లెనిన్ బాబు, జిత్తుక వీర్రాజు, మేకా సత్యవర ప్రసాద్, తదితరులు ప్రసంగించారు. అనంతరం స్థానిక సిహెచ్‌సిలో గర్భిణు, రోగులకు, పండ్లు, భవిత కేంద్రంలో చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందజేశారు. మాచరమట్ల గ్రామంలో వృద్ధులకు దుప్పట్ల పంపిణీ చేశారు. ప్రతి ఏటా సామాజిక కార్యక్రమాలు నిర్వహి స్తున్న వెంకన్న కుటుంబ సభ్యులు, జిత్తుక మల్లికా ర్జునుడు, జెవివి సత్యనారాయణ, శ్రీనివాసరావులను అభినందించారు. తొలిత వెంకన్న చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు.

సస్పెన్షన్ ఉత్తర్వుల ఉపసంహరణకు డిమాండ్

ప్రజాశక్తి - ముమ్మిడివరం

గురుకుల పాఠశాల కు చెందిన బాలికపై అత్యాచార ఘటనలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయినిల సస్పెండ్‌ను నిరసిస్తూ జారీ చేసిన ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని విద్యార్థినిలు డిమాండ్ చేశారు. ఇటీవల బాలిక పై అత్యాచార ఘటనలో వాస్తవానికి విరుద్ధంగా నిబద్ధత, నిజాయితీతో పని చేస్తున్న ప్రిన్సిపల్ దూడ దైవ శారద, గణిత ఉపాధ్యాయిని లోవ కుమారి లను సస్పెండ్ చేయడం అన్యాయమని విద్యార్థినిలు అన్నారు. మంగళవారం విద్యార్థినిలు తరగతులు బహిష్కరించి పాఠశాల ఆవరణలో అందోళన చేపట్టారు. ఈ అందోళనకు పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు, పేరెంట్స్ కమిటీ సభ్యులు మద్దతు తెలిపారు. ఈ నిరసన అందోళనలో విద్యార్థినిలు మాట్లాడుతూ ప్రిన్సిపల్, ఉపాధ్యాయిని లను సస్పెండ్ చేయడం కుట్ర పూరితమేనని, వెంటనే సస్పెండ్ ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలని పట్టుబట్టారు. అందోళన విరామించకపోవడంతో విషయం తెలుసుకున్న ఉమ్మడి జిల్లాల గురుకుల పాఠశాలల పర్యవేక్షణ అధికారిని రాజకుమారి పాఠశాల వద్దకు చేరుకుని విద్యార్థినిలు వారి తల్లిదండ్రులు, పేరెంట్స్ కమిటీతో చర్చించారు. ప్రిన్సిపల్‌గా శారద వచ్చిన తరువాత మమ్మల్ని బాగా చూసుకుంటున్నారని, చదువు బాగా చెబుతున్నారని అన్నారు. తక్షణమే వారిని విధుల్లోకి తీసుకోవాలని పట్టుబట్టారు. దీనిపై విషయాన్నీ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి, సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీనివ్వడంతో విద్యార్థినిలు నిరసన అందోళన విరామించారు. కార్యక్రమం లో విద్యార్థిని లతో పాటు తల్లిదండ్రులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


గురుకుల పాఠశాల విద్యార్థినుల ఆందోళన

సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాసరావు

వైసిపి ఆధ్వర్యంలో 65 వేల సంతకాల సేకరణ

ప్రజాశక్తి - అయినవిల్లి

మెడికల్ కాలేజీలో ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ వైసిపి కోటి సంతకాల సేకరణలో భాగంగా పి గన్నవరం నియోజకవర్గ కో- ఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సుమారు 65 వేల సంతకాలను సేకరించారు. ఈ పత్రాలను ఈ నెల 10న జిల్లా అధ్యక్షులుకు అందజేసే కార్యక్రమానికి ప్రతి కార్యకర్త, రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులందరూ భారీ సంఖ్యలో విచ్చేయాలని పిలుపునిచ్చారు. ఈ కోటి సంతకాల కార్యక్రమంలో సహకరించి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి గన్నవరపు శ్రీనివాసరావు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ అబ్జర్వర్ చింతలపాటి శ్రీనివాసరాజు, జిల్లా ఉపాధ్యక్షులు కూడుపూడి విద్యాసాగర్, అయినవిల్లి మండల పార్టీ అధ్యక్షులు మేడిశెట్టి శ్రీనివాసరావు, అంబాజీపేట మండల పార్టీ అధ్యక్షుడు విత్తనాలు ఇంద్రశేఖర్, పి గన్నవరం మండల పార్టీ అధ్యక్షులు యన్నాబత్తుల ఆనంద్, రాష్ట్ర బూత్ కార్యదర్శి చెట్ల రామారావు, కనుమూరు సత్యనారాయణరాజు, పెట్ట జగన్, మట్టపర్తి రామారావు, మిండుగూటి రాంబాబు, బొంతు శ్రీనివాసరావు, కొండేటి సురేష్ , అకుమర్తి రమేష్ , మందా దుర్గారావు, దాకారాపు తులసీరామ్, తదితరులు పాల్గొన్నారు.

హెల్మెట్‌పై వాహనదారులకు అవగాహన

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

అమలాపురం తాలూకా పోలీస్ స్టేషన్ ఎస్ఐ వై.శేఖర్ బాబు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది మంగళవారం అమలాపురం మండలం బట్నవిల్లి క్రాస్‌రోడ్ వద్ద హెల్మెట్ పై వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలపై ప్రయాణిస్తున్న వాహనదారులను ఆపి భద్రత చర్యలపై వారికి సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ ఏడుకొండలు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దాతల సహకారం అభినందనీయం

ప్రజాశక్తి - కాట్రేనికోన

విద్యాభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని ప్రధానోపాధ్యాయురాలు రేకపల్లి అంబ పేర్కొన్నారు. మంగళవారం విఎన్ఎమ్ మెమోరియల్ హైస్కూల్‌కు ఫ్రెండ్లీ క్లబ్ సభ్యుల సహకారంతో 6 సీలింగ్ ఫ్యాన్లను ప్రధానోపాధ్యాయురాలుకు అందజేశారు. ఈ సందర్భంగా ఫ్రెండ్లీ క్లబ్ సభ్యులను ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో ఫ్రెండ్లీ క్లబ్ వ్యవస్థాపకుడు ఆకొండి నాగ రవీంద్ర జోగయ్య శాస్త్రి, గౌరవ అధ్యక్షులు తాతపూడి లక్ష్మీ నారాయణ మూర్తి, ముఖ్య సలహాదారుడు ఆకొండి ఉమా మహేష్ శర్మ, అధ్యక్షులు గ్రంధి నానాజీ, కోశాధికారి చల్లాగోపీ, పిబిఎమ్‌కె.మూర్తి, ఉపాధ్యక్షులు సుంకర పవిత్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'వాడపల్లి' పాలకమండలి నియామకం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి ప్రభుత్వం 17 మంది సభ్యులతో కూడిన నూతన పాలకమండలిని ఏర్పాటు చేస్తూ మంగళవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పాలకమండలిలో ఛైర్మన్‌గా ఆత్రేయపురం గ్రామానికి చెందిన ముదునూరి వెంకటరాజు నియమించింది. చలుమూరి రాంబాబు, గంగవరపు పద్మావతి, కాసా చాముండేశ్వరి, కొల్లుబోయిన శ్రీనివాసరావు, పెండెం కుమారి, పెండ్యాల భవాని, సలాది నాగేశ్వరరావు, సరెళ్ల సరిత, ఏపుగంటి విజయ కుమారి, చింతపల్లి సత్యనారాయణ, తమ్మన సాయి ప్రసాద్, యల్లమిల్లి చంద్రకుమారి, కొండపల్లి రామచంద్రరావు, శిష్టా సూర్య కుటుంబరావు, దాలిపర్తి శ్రీలక్ష్మి, గోసాల అప్పల నరసలను పాలకమండలి సభ్యులుగా నియమితులయ్యారని ఎంఎల్ఎ బండారు సత్యానందరావు తెలిపారు.

క్రీడా పోటీల ఏర్పాట్లపై సమావేశం

ప్రజాశక్తి - కొత్తపేట

స్థానిక బాలికల హైస్కూల్‌లో ఉపాధ్యాయుల గేమ్స్ షెడ్యూల్‌లో భాగంగా డివిజన్ లెవెల్‌లో క్రికెట్ (పురుషులు) త్రోబాల్(మహిళలు) నిర్వహించడానికి ఎంఇఒ ఎం.హరిప్రసాద్ అధ్యక్షతన జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రెటరీ (ఉమెన్స్) ఎఎస్ఎస్ రమాదేవి పర్యవేక్షణలో సమావేశం మంగళవారం నిర్వహించారు. డిఇఒ సలీమ్ బాషా, డివైఇఒఒ ఎ.రామకృష్ణమూర్తి డివిజన్ పరిధిలో గల 7 మండలాల ఎంఇఒలు, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొని భోజనాలు, గ్రౌండ్ ప్రిపరేషన్స్ తదితర కార్యక్రమాలు విజయ వంతంగా నిర్వహించాలన్నారు. దీనికి ఏర్పాటు చేయాలని తెలియచేశారు.

కాకినాడలో విలీనం చేయాలని డిమాండ్

ప్రజాశక్తి- రామచంద్రపురం

రామచంద్రపురం నియోజకవర్గాన్ని కాకినాడ జిల్లాలో కలపాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష జెఎసి మంగళవారం సంతకాల సేకరణ, పోస్ట్ కార్డు ఉద్యమాన్ని ద్రాక్షారామలు నిర్వహించారు. ప్రజల న్యాయబద్ధమైన, దీర్ఘకాలిక డిమాండ్‌ను కూటమి ప్రభుత్వం బహిరంగంగా నిర్లక్ష్యం చేస్తోందని జెఎసి కన్వీనర్ మాగాపు అమ్మిరాజు, కో-కన్వీనర్ బత్తుల సిద్ధూ ఆగ్రహం వ్యక్తం చేశారు. 5 నెలలుగా నిరంతర ఉద్యమాలు, 52 గ్రామ పంచాయతీలు, రెండు మండల ప్రజా పరిషత్ మున్సిపాలిటీ చేసిన ఏకగ్రీవ తీర్మానాలను ప్రభుత్వం పట్టించుకోకపోవడం అవమానకరమని విమర్శించారు. మంత్రి వాసంశెట్టి సుభాష్ కాకినాడ జిల్లా విషయంపై సుముఖత చూపకపోవడం బాధాకరమన్నారు. ఇది ప్రజలంతా ఆలోచించవలసిన విషయం అని పేర్కొన్నారు. రామచంద్రపురం ఆర్‌డిఒ పరిధిలో ఈ రెండు మండలాలే ఉండటం వల్ల రెవెన్యూ డివిజన్ నిర్వహణ క్లిష్టమవుతుందని, రెవెన్యూ డివిజన్ అదృశ్యం అయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల హామీ అమలు చేయాలని చేయకపోతే రాబోయే మున్సిపల్ స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల తీర్పు కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతుందని నాయకులు హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ముప్పనపల్లి గణేష్, ఆళ్ల సుబ్రహ్మణ్యం, ఆళ్ళ బుజ్జి, నల్లా బుచ్చిరాజు, వీరు బండి, దుళ్ళ కొండ, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు దొమ్మలపాటి సత్యనారాయణ, టిడిపి నాయకులు ఆకుల కొండ, పిడిఎస్‌యు నాయకులు కరుపోతు నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టంపై అధికారులతో సర్వే

ప్రజాశక్తి - మామిడికుదురు

పాశర్లపూడి, పాశర్లపూడి లంక గ్రామాలలో ఒఎన్‌జిసి కార్యకలాపాల వల్ల పంట నష్టంపై మంగళవారం రెవెన్యూ, ఉద్యానవన, వ్యవసాయ శాఖల ఆధ్వర్యంలో సర్వే చేపట్టారు. వాడబోది మీడియం డ్రైయిన్‌కు ఇరువైపులా కొబ్బరి తోటలు, వరిచేలు, ఒఎన్‌జిసి కార్యకలాపాలతో దెబ్బతిని తీవ్రం గా నష్టపోయామని ఇటీవల కలెక్టర్ మహేష్‌కుమార్‌కు రైతులు ఫిర్యాదు చేసిన విషయం విధితమే. దీనిపై ఆర్‌డిఒ కె.మాధవి తోపాటు పలు శాఖలకు చెందిన ఉద్యోగులు దెబ్బతిన్న పంట పొలాలు పరిశీలించారు. రైతులతో మాట్లాడి పంట నష్టం వివరాలు తెలుసుకున్నారు. దీనిపై స్పష్టత కోసం మూడు శాఖల ఉద్యోగులతో సంయుక్తంగా సర్వేకు ఆదేశించారు. ఈ సర్వేను సర్పంచ్ తెల్లగారెడ్డి సూర్య ప్రకాశరావు, స్థానికులు పరిశీలించారు.

యుటిఎఫ్ మోడల్ టెస్ట్ పేపర్ల పంపిణీ

ప్రజాశక్తి - మండపేట

ద్వారపూడి జెడ్‌పి బాలుర ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు మంగళవారం మోడల్ టెస్ట్ పుస్తకాలు పంపిణీ చేశారు. మానవతా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో యుటిఎఫ్ ప్రచురించిన పదవ తరగతి మోడల్ టెస్ట్ పుస్తకాలను ఉచితంగా విద్యార్థులకు అందజేశారు .మానవతా స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పల్లా బాబు, శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థు లంతా ఈ పుస్తకాలు చదువుకుని పరీక్షల్లో అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులు సూచించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు అడబాల బుల్లబు, ప్రధానోపాధ్యాయులు సవితాల సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు డి.శ్రీనివాసరావు, జి.శివ భాస్కర్, రుద్ర, లచ్చయ్య, ఎంవిఆర్.సుబ్ర హ్మణ్యం, బి.రాము, శర్మ, బి.శాంతి తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయానికి కంప్యూటర్ల వితరణ

ప్రజాశక్తి - ఆలమూరు

మండల కేంద్రంలోని గ్రంథాలయానికి శిక్షణ ఫౌండేషన్ సౌజన్యంతో రెండు కంప్యూటర్లు, ఒక ఎల్ఇడి టివి, ఒక మొబైల్ వితరణ చేశారని లైబ్రేరియన్ నమశ్శివాయ మంగళవారం తెలిపారు. వీటిని ఆ సంస్థ సుమారు రూ.1.05 లక్షలు వెచ్చించి కొనుగోలు చేసి గ్రంథాలయ పాఠకులకు అందుబాటులోకి తీసుకుని వచ్చిందని ఆయన వివరించారు. ఈ విధంగా ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా గ్రంథాల య సంస్థ ఆదేశాల మేరకు డిజిటల్ అక్షరాస్యత కొరకు జిల్లాలో 20 గ్రంథాలయాలకు ఈ విధమైన సహకారాన్ని శిక్షణ సంస్థ అందించినట్లు తెలిపారు. దీంతో పేద విద్యార్థులు ఉచితంగా కంప్యూటర్ను వినియోగించుకుంటూ విద్యను అభ్యసించవచ్చని ఆయన తెలిపారు. అలాగే శిక్షణ సంస్థ సభ్యులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

కేన్సర్ బాధితునికి రూ.10 వేల సాయం

ప్రజాశక్తి - రామచంద్రపురం

కేన్సర్ బాధితునికి మంత్రి సుభాష్ రూ.10 వేలు మంగళవారం అందజేశారు.ద్రాక్షారామం గ్రామపంచాయతీ బియ్యంపేటకి చెందిన వాసంశెట్టి శంకర్రావు కేన్సర్ వ్యాధితో బాధపడుతున్నారు. ఆయన అనారోగ్య పరిస్థితిని స్థానిక కూటమి పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న మంత్రి సుభాష్ అతని ఇంటికి వెళ్లి పరామర్శించారు. వైద్య సహాయం నిమిత్తం రూ.10 వేల సాయం అందించారు. మందులు సక్రమంగా తీసుకుంటూ మనోధైర్యంతో జీవించాలన్నారు. శంకర్రావు కుటుంబ సభ్యులు, కూటమి నాయకులు మంత్రి సుభాష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

కార్టూ'నిజం'

నేరాలు ఘోరాలు

హత్య కేసులో మరో వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి - జగ్గంపేట

కిర్లంపూడి మండలం భూపాలపట్నం హత్య కేసులో మరో వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్ తెలిపారు. గత నెల ఐదో తేదీన కాకర అప్పారావును హత్య చేసి పరారైన కుళ్ళ నాగేశ్వరరావును గోకవరం రోడ్డులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల బస్ షెల్టర్ వద్ద మంగళవారం అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. తన అన్నయ్య రాజీబాబుతో కలిసి అప్పారావును రాడ్లతో కొట్టి చంపినట్లు ఒప్పుకున్నట్లు తెలిపారు. నిందితుడిని కోర్టులో హాజరుపరిచినట్లు సిఐ వెల్లడించారు.

ఫిజియోథెరపీ కేంద్రంలో చోరీ

ప్రజాశక్తి - కోటనందూరు

తుని మార్కెట్ యార్డు సమీపంలోని శ్రీ సుకన్య ఫిజియోథెరఫీ కేంద్రంలో సోమవారం అర్ధరాత్రి దొంగలు చోరీకి పాల్పడ్డారు. కేంద్రంలో ఉన్న రూ.30 వేల నగదును, ఈ కేంద్రానికి ఎదురుగా ఉన్న ఇంటిలో ద్విచక్రవాహనాన్ని దొంగలు ఎత్తుకుపోయారు. తుని ఎంపిపి బొప్పన రాము ఫిజియోథెరఫీ సెంటర్‌ను నిర్వహిస్తున్నారు. సిసి పుటేజీలను పోలీసులు పరిశీలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ విజయబాబు తెలిపారు.

అనుమానాస్పద వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి - కోటనందూరు

తుని రైల్వే స్టేషన్‌లో అనుమానస్పదంగా తిరుగుతున్న ఒక వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. మంగళవారం తుని రైల్వే స్టేషన్‌లో పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో అనుమానస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేశారు. మన్యం జిల్లా పార్వతీపురానికి చెందిన అభిషేక్‌గా గుర్తించారు. అతని వద్ద రూ.52 వేలు నగదు ఉండటంతో అతనని ప్రశ్నించారు. సరియైన సమాధానం చెప్పకపోవడంతో అతనిని అరెస్టు చేసినట్లు రైల్వే ఎస్ఐ జి.శ్రీనివాసరావు తెలిపారు. అతని నుంచి రూ.52 వేల నగదుతోపాటు, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో రైల్వేస్టేషన్‌లో తనిఖీలు చేస్తున్నామన్నారు. తనిఖీల్లో రాజమహేంద్రవరం క్రైం ఎస్ఐ సతీష్, ఎఎస్ఐ గోవింద, హెడ్ కానిస్టేబుల్ పి. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

490 కేజీల పిడిఎస్ బియ్యం పట్టివేత

ప్రజాశక్తి - రౌతులపూడి

అక్రమంగా రవాణా చేస్తున్న రేషన్ బియ్యాన్ని పౌర సరఫరాల శాఖ అధికారులు, పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎంఎస్ఒ ప్రసాద్, ఎస్ఐ వెంకటేశ్వరరావు తెలిపిన వివరాలు ఇలావున్నాయి.. మండలంలోని గిరిజం గ్రామానికి చెందిన చెక్కా సతీష్ ప్రజల నుంచి కొనుగోలు చేసిన రేషన్ బియ్యాన్ని రౌతులపూడికి ఆటోలో తరలిస్తుండగా దాడి చేసి పట్టుకున్నారు. 11 సంచుల్లో 490 కేజీల పిడిఎస్ బియ్యాన్ని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. బియ్యం విలువ సుమారు రూ.22,775 ఉంటుందని ఎంఎస్ఒ ప్రసాద్ తెలిపారు. బియ్యాన్ని తరలిస్తున్న సతీష్‌పై 6ఎ కేసు నమోదు చేసి,ఆటోను సీజ్ చేసినట్లు తెలిపారు.

విద్యార్థి అదృశ్యంపై కేసు నమోదు

ప్రజాశక్తి - గొల్లప్రోలు

మండలంలో విద్యార్థి అదృశ్యంపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని చేబ్రోలు హరే రామ్ నగర్‌కు చెందిన జాగు ప్రదీప్(17) గడచిన శనివారం సెల్‌ఫోన్‌తో ఇంటి వద్ద ఆడుతున్నాడు. చదువుకోకుండా తరచూ ఫోన్‌తో కాలక్షేపం చేయడం ఏంటని తండ్రి మందలించాడు. దీంతో మనస్థాపానికి గురైన ప్రదీప్ ఇంటి నుంచి ఎవరికీ చెప్పకుండా వెళ్ళిపోయాడు. ప్రదీప్ కోసం పరిసర ప్రాంతాలలోనూ బంధువుల ఇళ్లలోనూ వెతికినప్పటికీ ఆచూకీ లభ్యం కాలేదు. దీంతో కుమారుడు అదృశ్యంపై అతని తండ్రి సత్యనారాయణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రదీప్ స్థానిక ఆదర్శ ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ ఫస్ట్ ఇయర్ చదువుతున్నాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎన్.రామకృష్ణ తెలిపారు.

పట్ట పగలే చోరీ

ప్రజాశక్తి - జగ్గంపేట

ఇల్లు అద్దెకు కావాలని వచ్చి మహిళపై దాడి చేసి పుస్తెలతాడు, మంగళ సూత్రాలు పట్టపగలే చోరీ చేసిన సంఘటన మంగళవారం స్థానిక శ్రీరామ్ నగర్‌లో చోటుచేసుకుంది. స్థానిక పులపర్తి సూపర్ బజార్ ప్రక్కన ఉన్న పైలా శ్రీమన్నారాయణ ఇంట్లోకి మధ్యాహ్నం సమయంలో ఇద్దరు వ్యక్తులు వచ్చారు. ఇల్లు అద్దెకు కావాలన్నారు. ఇంటి ఓనర్ భార్య సుబ్బలక్ష్మి వారికి ఇల్లు చూపిస్తుండగా ఆమెపై మత్తుమందు స్ప్రే చేసి మెడలో ఉన్న సుమారు మూడు కాసుల బంగారంతో చేసిన ఆభరణాలను దోచుకుపోయారు. బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సంఘటన స్థలాన్ని ఎస్ఐ రఘునాథరావు పరిశీలించారు. సీసీ పుటేజ్ ఆధారంగా చోరీ వివరాలను సేకరిస్తున్నారు.

అత్యాచార ఘటనలో ముగ్గురు అరెస్ట్

ప్రజాశక్తి - ముమ్మిడివరం

ముమ్మిడివరం గురుకుల బాలికల పాఠశాలకు చెందిన టెన్త్ విద్యార్థినిపై అత్యాచారానికి పాల్పడిన నిందితునితో పాటు అతనికి సహకరించిన మరో ఇద్దరిని అరెస్టు చేసినట్లు అమలాపురం డిఎస్‌పి టిఎస్ఆర్‌కె.ప్రసాద్ తెలిపారు. వివరాలను మంగళవారం ముమ్మిడివరం పిఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. కాట్రేనికోన మండలంలోని పల్లంకుర్రు గ్రామానికి చెందిన బాలిక గురుకుల పాఠశాలలో టెన్త్ చదువుతో ఉన్నారు. విద్యార్థిని ఇంటి సమీపంలో నివసిస్తున్న నిందితుడు మోకా గిరిబాబు అలియాస్ గిరి, నేరేడుమిల్లి అర్చనాదేవి ఈనెల 3న గురుకుల పాఠశాలకు వెళ్లారన్నారు. అక్కడి సిబ్బందికి బాబాయిగా నమ్మబలికి, విద్యార్థినిని ఆసుపత్రి నెపంతో వెంట తీసుకువెళ్లారన్నారు. బయటకు వెళ్లిన అనంతరం గౌరీపట్నం తీసుకువెళ్లి అక్కడి నుంచి అమలాపురంలోని గణపతి లాడ్జి తీసుకువెళ్లారన్నారు. లాడ్జి గుమాస్తా నాగవరపు వెంకటరమణ అలియాస్ బద్రి సహకారంతో బాలికపై గిరిబాబు రెండు సార్లు అత్యాచారానికి పాల్పడినట్లు విచారణలో గుర్తించామన్నారు. మర్నాడు గురుకుల పాఠశాలకు బాలికను తీసుకువచ్చి దించి వేశారన్నారు. ముందురోజు ప్రిన్సిపల్ దూడ దైవ శారద ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. నిందితుడిని గిరిని అదుపులోకి తీసుకుని సిఐ మోహన్‌కుమార్, ఎస్ఐ జ్వాలా సాగర్ ఆధ్వర్యం లోదర్యాప్తు చేపట్టామన్నారు. విద్యార్థిని ఆచూకీ గుర్తించ మన్నార . బాధితురాలి వాంగ్మూలం మేరకు కేసు నమోదు చేసి నిందితుడు గిరిబాబుతో పాటు అతనికి సహకరించిన అర్చనాదేవి, లాడ్జి గుమాస్తా వెంకటరమణ (బద్రి)లను సోమవారం అరెస్ట్ వారిని కోర్టుకు తరలిస్తున్నట్లు తెలిపారు.

స్క్రబ్ టైఫస్‌పై అప్రమత్తంగా ఉండాలి

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ మహేష్‌కుమార్

ప్రజాశక్తి - అమలాపురం

స్క్రబ్ టైపస్ బ్యాక్టీరియా వ్యాప్తి పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు. స్క్రబ్ టైపస్‌పై వైద్యాధికారులతో మంగళవారం స్థాని కలెక్టరేట్ నందు ఆయన అధ్యక్షతన సమీక్షిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ యొక్క బ్యాక్టీరియా పంట పొలాలు తేమ ఉన్న ప్రదేశాలలో వ్యాప్తి చెందుతుందన్నారు. అదేవిధంగా పేడపురుగు నుంచి లార్వాలు వ్యాప్తి చెంది కీటకాలుగా జనిస్తాయన్నారు. ఇది కుట్టిన వెంటనే 5 సార్లు జ్వరం రావడంతో పాటుగా తలనొప్పి , బద్ధకంగా ఉంటుందన్నారు. అదేవిధంగా శ్వాస తీసుకోవడం ఇబ్బందిగా మారుతుందన్నారు ఇది కుట్టినచోట నల్లని మచ్చ ఏర్పడుతుందన్నారు. సాధారణ యాంటీవైరస్ మందుల ద్వారా నివారించు కోవచ్చునన్నారు. వ్యక్తులు వ్యక్తిగత దుస్తులు శరీమంతా ధరించాలని, సామాజిక, పరిసరాల, వ్యక్తి గత పరిశుభ్రత విధిగా పాటించాలన్నారు. లోషన్ వేసుకొని నేలపై కాకుండా మంచం మీద నిద్రించాలన్నారు. ఇది కుట్టిన సమీపంలోని వైద్యులను సంప్రదించాలన్నారు ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఒ దుర్గారావు దొర, అదనపు డిఎంహెచ్ఒ భరత లక్ష్మి, డిసిహెచ్ఎస్ కార్తీక్, డాక్టర్ ప్రతాప్, రాపిడ్ రెస్పాన్స్ టీం డాక్టర్లు తిరుమలరావు, అరుణకుమారి, శ్రీనివాస్, జాన్ విల్సన్ తదితరులు పాల్గొన్నారు.

స్కేల్ ఫైనాన్స్ ప్రకారం పరిమితులను పెంచాలి

వ్యవసాయానుబంధ రంగాల రుణాల కల్పనలో ప్రాంతీయ భౌగోళిక పరిస్థితులను బట్టి పెట్టుబడి ఖర్చులను స్కేల్ ఫైనాన్స్ ప్రకారం పరిమితులను పెంచాలని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా స్థాయి టెక్నికల్ కమిటీ సమావేశంకలెక్టర్ అధ్యక్షతన జిల్లా సహకార బ్యాంకు సిఇఒ కమిటీ కన్వీనర్ పవన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ అరటి, కొబ్బరి పంటలు, మత్స్య సాగు రుణాల పరిమితుల నిర్ధారణ, రుణ పరిమితుల పశుసంవర్ధక పాడి పశు వుల పెంపకం స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ నిర్ధారణకు రాష్ట్ర స్థాయి టెక్నికల్ కమిటీ సిఫార్సులను పరిగణనలో తీసుకున్నట్లు తెలిపారు.జిల్లా కమిటీ సభ్యులు సమక్షంలో పలు రకాలుగా చర్చలు జరిపి సిఫార్సుల ను సమీక్షించి పెంపు చేసిందన్నారు. సమావే శంలో వ్యవసాయ శాఖ అధికారి బోసు బాబు ఉద్యాన అధికారి వివి రమణ, మత్స్య శాఖ అధికారి పీవీ శ్రీనివాసరావు పశుసంవర్ధన శాఖ అధికారి మనోజ్ కుమార్ , ఎల్డిఎం కేశవ్ వర్మ, యు బి ఐ అగ్రికల్చర్, హెడ్ రవి, నాబార్డ్ డిడిఎం స్వామి నాయుడు, తదితరులు పాల్గొ న్నారు.

ఎంఎస్ఎంఇ పార్క్ విధివిధానాలపై సమీక్ష

ఉప్పలగుప్తం నందు ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ క్వాయర్ ఆధారిత ఎంఎస్ఎంఇ పార్కుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ వెల్లడించారు. మంగళవారం ఎపీఐఐసిసి జిల్లా పరిశ్రమల కేంద్రం ఉద్యాన శాఖ జిల్లాలోని వివిధ క్వాయర్ పరిశ్రమల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి ఉప్పలగుప్తం నందు ఏర్పాటు చేయబోయే క్వాయర్ ఆధారిత ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ ఎంఎస్ఎంఇ పార్క్ విధివిధానాలపై సమీక్షించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నిశాంతి, ఉద్యాన అధికారి వివి.రమణ, ఎపిఐఐసి జోనల్ ఆఫీసర్ రమణారెడ్డి, డిఎస్‌సి జిఎం అరుణ, అంబటి సత్య మణికుమార్ రాణి, శ్రీనివాస్ వర్మ, పెదమల్లు నాగబాబు, మట్టపర్తి జలంధర్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ సత్యవతి

ప్రజాశక్తి - రామచంద్రపురం

రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గడి సత్యవతి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌ను ఆయన క్యాంపు కార్యాలయంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పట్టణంలోని 2,4 బూత్‌లకు సత్యవతిని పరిశీలకులుగా పార్టీ అధిష్టానం నియమించింది. ఈ నేపథ్యంలో ఆయా బూత్‌లలో ఉన్న పార్టీ నాయకులను, కార్యకర్తలను కలుసుకొని అక్కడ విషయాలను, పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఆమె చర్చించారు. అనంతరం మంత్రి సుభాష్‌ను కలిసి పలు అంశాలపై చర్చించారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువయ్యేలా, పార్టీను మరింత పటిష్ఠం చేసేలా కషి చేయాలని ఈ సందర్భంగా మంత్రి సుభాష్ సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు కాకినాడ రామారావు, స్థానిక నాయకులు గడి గోవిందు తదితరులు పాల్గొన్నారు.

స్టాల్స్ పరిశీలిస్తున్న ఆర్డిఒ కె.మాధవి

పట్టుదలతోనే లక్ష్య సాధన

ప్రజాశక్తి - అమలాపురం

ఆసక్తి, పట్టుదల, కృషి ఉంటే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చు అని ప్రపంచ వికలాంగుల దినోత్సవంలో ఆర్‌డిఒ కె.మాధవి అన్నారు. అమలాపురం అంబేద్కర్ భవన్ నందు మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. వికలాంగులను సమాజంలో గౌరవించేలా, వికలాంగు అభివృద్ధికి అడ్డంకులను తొలగించడానికి ప్రభుత్వాలు పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా అందరికీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. అమలాపురం హరి మనోవికాస కేంద్రం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్.రాజశేఖర్ మాట్లాడుతూ మనిషి విలువలను గుర్తించే రోజు, ప్రతిభకు ఎలాంటి అడ్డంకులు ఉండవని అన్నారు. హరి మనో వికాస కేంద్రం డైరెక్టర్ ఎస్. రాజ్ కుమార్ మాట్లాడుతూ వికలాంగత అంటే బలహీనత కాదనీ అది ఒక వేరైన జీవన విధానం, శక్తి, దృష్టికోణం మాత్రమేనని అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ఆర్‌డిఒ పరిశీలించి విద్యార్థులను అభినందించారు. అలాగే విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు చూపర్లను ఆకట్టుకున్నాయి. అనంతరం హరి మనోవికాస కేంద్రం ఆధ్వర్యంలో వచ్చిన అందరికీ భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌డిఒ రుద్ర, మెప్మా అధికారి పెంచలయ్య, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులను ప్రోత్సహించాలి

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వికలాంగుల్లో ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తే వారు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ సలీం బాషా అన్నారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంఇఒ వరప్రసాదరావు, ఎ.సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. డిఇఒ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మరొక విశిష్ట అతిథిగా పాల్గొన్న మండల అభివృద్ధి అధికారి బికెఎస్ఎస్‌వి.రామన్ మాట్లాడుతూ వికలాంగులకు పౌష్టికాహారం, వ్యక్తిగత పరిశుభ్రత ఉండేటట్లు తల్లిదండ్రులు తగిన శ్రద్ధ తీసుకోవాలన్నారు. అనంతరం నిర్వహించిన పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. డొక్కా సీతమ్మ సేవా సమితి' వారిచే వికలాంగ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఐఇఆర్‌టిలు అరుణ, జానకి, ఉపాధ్యాయులు ఎస్‌వివిఎన్ఎస్ ప్రసాద్, సురేష్, ఆఫీసు సిబ్బంది రాంబాబు, ప్రశాంతి, సిఆర్ఎంటీలు రాజేంద్ర, ఆత్మారావు, సుధాకర్, జాన్, బాబీ తదితరులు పాల్గొన్నారు.

సత్కరిస్తున్న సర్పంచ్ శ్రీదుర్గ,చిన్ని దంపతులు

ఎంపిపి జానకి దంపతులకు ఘన సత్కారం

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

ఎంపిపి దంగేటి వీర అచ్యుత జానకి, రాంబాబు దంపతులను మంగళవారం గొల్లవిల్లి సర్పంచ్, వైసిపి మహిళా విభాగం మండల అధ్యక్షురాలు జొన్నాడ శ్రీదుర్గ, చిన్ని దంపతులు సత్కరించారు. ఇటీవల సర్పంచ్ శ్రీదుర్గ నూతన గృహం నిర్మించుకున్నారు. ఈ సందర్భంగా ఎంపిపి దంపతులు సర్పంచ్ ఇంటికి విచ్చేశారు. తనకు వైసిపి మహిళా విభాగం మండల అధ్యక్షురాలిగా పదవి వచ్చేందుకు కృషి చేసినందుకుగాను కృతజ్ఞతగా ఎంపిపి జానకి దంపతులకు దుశ్శాలువాలు కప్పి సర్పంచ్ శ్రీదుర్గ ఘనంగా సత్కరించారు. ఎంపిపి జానకి దంపతులు మాట్లాడుతూ వైసిపి బలోపేతానికి కృషి చేయాలని సర్పంచ్ శ్రీదుర్గ చిన్ని దంపతులకు సూచించారు.

11న కొంకాపల్లిలో ఆత్మీయ కలయిక

ప్రజాశక్తి - అమలాపురం

అమలాపురం కొంకాపల్లి సత్తెమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో ఈ నెల 11న మాదిగల ఆత్మీయ కలయిక కార్యక్రమం యథావిధిగా నిర్వహిస్తామని ఎంఎల్‌సి బొమ్మి ఇజ్రాయిల్ తెలియజేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ కార్యక్రమం వాయిదా పడిందని వచ్చే వార్తలను నమ్మవద్దన్నారు. కార్యక్రమంలో యార్లగడ్డ రవీంద్ర, మడికి శ్రీరాములు, తెన్నేటి రాజబాబు, మెరుగుపువ్వు మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

జనవరి 25న ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

ఎంఆర్‌పిఎస్, ఎమ్మెస్పి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే మాదిగల ఆత్మీయ కలయిక 2026 జనవరి 25న పార్టీలకు అతీతంగా నిర్వహించబోతున్నటు అనుబంధ సంఘాల నాయకులు మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. జిల్లా కో ఇంచార్జి డాన్ సూరి మాట్లాడుతూ జనవరి 25న నిర్వహించే ఆత్మీయ కలయికకు మంద కృష్ణ ముఖ్య అతిథిగా విచ్చేస్తారన్నారు. వివిధ రాజకీయ పార్టీలలో ఉన్న ప్రజా ప్రతినిధులు అందరిని కలిసి ఆహ్వానించబోతున్నామని తెలియజేశారు. సమావేశం లో ఎంఆర్‌పిఎస్ నాయకులు నూటుకుర్తి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌టియు జిల్లా కౌన్సిలర్‌గా కళ్యాణ్ బాబు

ప్రజాశక్తి - మామిడికుదురు.

కళ్యాణ్‌బాబును సత్కరిస్తున్నఉపాధ్యాయులు

ఎస్‌టియు జిల్లా కౌన్సిలర్‌గా కారుపల్లి కళ్యాణ్‌బాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మామిడికుదురులో మంగళవారం జరిగిన సమావేశంలో ఉపాధ్యాయులు అతనికి శాలువ కప్పి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారంలో ఎస్‌టియు మొదటి స్థానంలో ఉందన్నారు. సమస్యల పరిష్కారమే తమ మొదటి ఎ జెండా అని పేర్కొన్నారు. సమావేశంలో మండల శాఖ అధ్యక్షుడు చిక్కం రవికుమార్, ప్రధాన కార్యదర్శి నేల వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు కొమ్ముల వీర రాఘవరావు, మట్ట నాగరాజు, శిరిగినీడి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కేశవస్వామి పవిత్రోత్సవాలు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మండలంలోని ర్యాలి గ్రామంలో స్వయంభు పుణ్యక్షేత్రం శ్రీ జగన్మోహిని కేశవ స్వామి మూడు రోజులపాటు జరిగే పవిత్రోత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాలలో ఆలయ కార్య నిర్వహణ అధికారి భాగవతుల వెంకటరమణమూర్తి దంపతులు, ఆలయ ఛైర్మన్ మెర్ల నాగేశ్వరరావు దంపతులు కార్యక్రమాలు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమాలను తిల కించేందుకు యాత్రికులు రావడంతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది.

మెడికల్ క్యాంప్‌నకు అనూహ్య స్పందన

ఉచిత వైద్యశిబిరం లో పాల్గొన్న ఎంఎల్ఎ గిడ్డి

ప్రజాశక్తి - అంబాజీపేట

అంబాజీపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో ఉచిత మల్టీస్పెషాలిటీ క్యాంప్‌ను మంగళవారం నిర్వహించారు. వైద్య శిబిరాన్ని ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ ప్రారంభించారు. లీజర్ మెమోరియల్ ఆసుపత్రి వారి సౌజన్యంతో మిస్సమ్మ ఆసుపత్రి వ్యవస్థాపకులు డాక్టర్ లీజర్ అమ్మ 99వ జయంతి సందర్భంగా ఈ మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ జర్మనీలో జన్మించి ఇంగ్లాండ్‌లో చదువుకున్న డాక్టర్ లీజర్ అమ్మ 1967 లో అంబాజీపేటలో చిన్న క్లినిక్ ప్రారంభించారన్నారు. నేడు 24 గంటలు సేవలతో పూర్తి హాస్పిటల్‌గా అభివృద్ధి చేశారని అన్నారు. గ్రామాల అభివృద్ధి, పేదల సేవకు ఆమె చేసిన కృషి చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. వివిధ విభాగాల వైద్య నిపుణులు వైద్యసేవలు అందించి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు, సర్పంచ్ నాగాబత్తుల శాంతకుమారి సుబ్బారావు స్టేట్ డైరెక్టర్ శిరిగినీడి వెంకటేశ్వరరావు, రజా(రజ్వీ), అంబాజీపేట ఎఎంసి ఛైర్మన్ చిట్టూరి శ్రీనివాస్, సొసైటీ ఛైర్ పర్సన్ అరిగెల సూరిబాబు, కొర్లపాటి ఢిల్లీ, మైపాల తాతాజీ, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, వైద్యులు, నర్సులు పాల్గొన్నారు.

బాలాంత్రంలో రక్త నమూనాల సేకరణ

ప్రజాశక్తి - కె.గంగవరం

కె.గంగవరం మండలంలోని బాలంత్రంలో 9 జ్వరం కేసులు నమోదయ్యాయి. ఈ మేరకు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి ఎం.దుర్గారావు దొర, డాక్టర్ తిరుమల్ రావు అసోసియేట్ ప్రొఫెసర్ (కాకినాడ) తదితరులు బాలాంతరం గ్రామం సందర్శించి స్థానిక జ్వర రోగులు రక్త నమూనాలు సేకరించారు. ఈ సందర్భంగా 70 మంది వ్యక్తిగత గృహాలను పరిశీలించారు. అనంతరం వారికి వ్యాధుల నిర్మూలనకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పేకేరు వైద్యులు డాక్టర్ ఎం. శ్రీలక్ష్మి, ఆరోగ్య కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పదిలో నూరు శాతం ఫలితాలు సాధించాలి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

విద్యార్థులు ప్రణాళికా బద్ధంగా చదివి టెన్త్ పబ్లిక్ పరీక్షల్లో నూరు శాతం ఫలితాలు సాధించాలని అమలాపురం డివిజన్ జిల్లా ఉప విద్యాశాఖాధికారి గుబ్బల సూర్య ప్రకాశం పేర్కొన్నారు. గాడిలంక జెడ్‌పి ఉన్నత పాఠశాల ను మంగళ వారం ఆకస్మికంగా సందర్శించారు.

దస్తావేజులు పోయినవి

తూర్పుగోదావరి జిల్లా రాజానగరం మండలం, రాజానగరం గ్రామ కాపురస్తులు మద్దూరి సురేష్ తండ్రి లేటు రామకృష్ణ అను నేను నాకు గల సీతానగరం మండలం కాటవరం గ్రామం రి.సనెం.199 రు దాఖలా (ప్రస్తుతం సబ్ డివిజన్ అనంతరం స.నెం.199/1) లింక్ డాక్యుమెంట్ ద.నెం.2723/1977 ఒరిజినల్ దస్తావేజును నేను జిరాక్సు తీయుంచుటకు వెళ్ళుచుండగా మార్గ మధ్యలో నాకు గల లింక్ ఒరిజినల్ దస్తావేజు నెం.2723/1977 (SRO-రాజమండ్రి) ది.03-12-2025సం॥రం తేదిన పడిపోయినది. కావున దొరికిన వారు యీ క్రింది మొబైల్ నెంబరుకు తెలియజేయవలసిందిగా మనవి.

మద్దూరి సురేష్
సెల్.8885588144

మహారాజశ్రీ కాకినాడ 6వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
O.S.No.74/2022
Between:
నలమిల్లి శారదదేవి & Another ..Plaintiffs
మరియు
కర్రి ఆదిలక్ష్మి & Others ...Defendants
కర్రి ఆదిలక్ష్మి,
W/o. కర్రి రాధమాధవ రెడ్డి, వయస్సు 69 సం॥లు, గృహిణి, R/o. డోర్.నెం. 7-191-1, వుంపల్లి రోడ్డు, గొల్లల మామిడాడ, పెదపూడి మండలం. ...1st Defendant
పై నెంబర్‌లో 1st Defendant కు నోటీసులు అమలు జరిగే నిమిత్తం ఎన్నిసార్లు కోర్టు ద్వారాను, రిజిష్టర్ పోస్ట్ ద్వారాను పంపిననూ, అదే అడ్రసులో ఉండి కూడా, సమన్లు తీసుకొనక త్రిప్పివేయుచూ కాలయాపన చేయుచున్నారు. సదరు 1st Defendant కు నోటీసులు అమలు జరిగే నిమిత్తం పై కోర్టుకు **ది.05-01-2026 తేదిన ఉదయం గం. 10.30 ని॥లకు** స్వయంగా గానీ, మీ వకీలు గారి ద్వారా గాని హాజరయి మీ అక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ వరోక్షమందు తీర్మానించడమగునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
రఫీ.ఎ. కిద్వాయి, అడ్వకేట్
డో.నెం. 65-12-7, మెహర్ నగర్, కాకినాడ.
సెల్: 98852 55554

మహారాజశ్రీ కాకినాడ 5వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No.492/2025
Between:
గొరుసు సత్యవేణి,
W/o. వెంకన్న, లాండ్ లార్డ్, డోర్.నెం.4-5-29, యేసు వారి స్ట్రీట్, కాకినాడ. ..ప్లెయింటిఫ్
మరియు
కొత్తూర్తి శ్రీ సారద సూర్య లక్ష్మి,
W/o. గొడి ఆదినారయణ మూర్తి, టీచర్, డోర్.నెం.54-5-5/11, యేసు వారి స్ట్రీట్, జగన్నాయక్‌పూర్, కాకినాడ. ...డిఫెన్‌డెంట్
పై నెంబర్‌లో Defendant కు నోటీసులు అమలు జరిగే నిమిత్తం ఎన్నిసార్లు కోర్టు ద్వారాను, రిజిష్టర్ పోస్ట్ ద్వారాను పంపిననూ, అదే అడ్రసులో ఉండి కూడా, సమన్లు తీసుకొనక త్రిప్పివేయుచూ కాలయాపన చేయుచున్నారు. సదరు Defendant కు నోటీసులు అమలు జరిగే నిమిత్తం పై కోర్టుకు **ది.06-01-2026 తేదిన ఉదయం గం. 10.30 ని॥లకు** స్వయంగా గానీ, మీ వకీలు గారి ద్వారా గాని హాజరయి మీ అక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ వరోక్షమందు తీర్మానించడమగునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
రఫీ.ఎ. కిద్వాయి, అడ్వకేట్
డో.నెం. 65-12-7, మెహర్ నగర్, కాకినాడ.
సెల్: 98852 55554

IN THE COURT OF THE V ADDL JUNIOR CIVIL JUDGE.KAKINADA
E.P.No.215/2025 in O.S.No.696/2020
Between:-
Vasamsettey Venkata Lakshmi ...Decree Holder
And
Thutta Appalaraju ...Judgment Debtor
To.
Thutta Appalaraju, S/o.Neriyya, D.No.70-18-3/1E,Bondagunta(V) near V.S.Lakshmi Degree College, Kakinada, Kakinada District.
పై నెంబరు అమలు గ్రంథములో JDR అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావునశ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం **ది.05-01-2026** తేదిన వాయిదా వేసియున్నారు. కావున మీరు ఆరోజు ఉదయం **10.30ని॥లకు** పై శ్రీకోర్టువారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల పై అమలు గ్రందము మీ పరోక్షమున తీర్మానించబడునని యిందుమూలముగా మీకు తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వు ప్రకారం)
Guthula Venkata Ramana
Kakinada Advocate, Kakinada
10-12-2025 Cell.9848172824

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
M.V.O.P. No. 630/2024
Between:
Vemagiri Deekshitha ***...Petitioner***
AND
Pennada Venkata Ratnam and Others ***...Respondents***
R-1: Pennada Venkata Ratnam, S/o. Venkateswara Rao, Hindu, aged 21 years, R/o. Door No. 1-282, Neelapalli Village, Near Krishna Temple, Tallarevu Mandal, Kakinada District. *(Driver of the Crime Vehicle bearing No. AP 39 UH 0036)*
R-2: Pasupuleti Kranthi Kumar, S/o. Buchibabu, aged about 35 years, Occupation, R/o. D.No. 8-50/1, Biccavolu Road, Pedapudi (V), Mamidada, E.G.District. *(Owner of the Crime Vehicle bearing No. AP 39 UH 0036)*
పై నెంబరు పిటిషన్‌లో 1, 2 రెస్పాండెంట్లు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 12-12-2025 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాజమండ్రి **ఎస్.సత్యవాణి**
05-12-2025 అడ్వకేట్, రాజమండ్రి

ప్రకటన
మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో: పిఠాపురం
I.A.No.116/24 in E.P.No.63/2019 in O.S.No.246/2015
Between:-
కొంజర్ల కొండబాబు ... పిటీషనర్/క్లయిమెంట్
మరియు
గింజాల రాజు వగైరా ... రెస్పాండెంట్
రెస్పాండెంట్ నెం:2
2. పసుపులేటి అనీల్ అనే అనీల్‌కుమార్ అనే అప్పారావు తండ్రి: ఆదినారాయణ,వయస్సు 36 సం॥లు, హిందూ, వ్యాపారం,డో.నెం.5-15, బిసి కాలనీ, గంగాలమ్మ గుడి దగ్గర, వలసపాకల, కాకినాడ రూరల్ మండలం
పై వ్యాజ్యంలో 2వ రెస్పాండెంటు కోర్టులో హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు ఎన్నిమార్లు నోటీసులు జారీ చేసినా కోర్టుకు హాజరు అగుటలేదు. కావున 2వ రెస్పాండెంట్ **ది.16-12-2025వ సం॥రం॥** తేదీని ఉదయం **10.30ని॥లకు** కోర్టువారి యెదుట వ్యక్తిగతంగా గాని, ప్లీడరుగారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును. కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము తెలియజేయడమైనది.
వాయిదా:16-12-2025
జి.డి. ప్రసన్నకుమార్
అడ్వకేట్, పిఠాపురం
సెల్: 9395389211

ప్రకటన
మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో: పిఠాపురం
I.A.No.117/24 in E.P.No.63/2019 in O.S.No.246/2015
Between:-
కొంజర్ల కొండబాబు ... పిటీషనర్/క్లయిమెంట్
మరియు
గింజాల రాజు వగైరా ... రెస్పాండెంట్
రెస్పాండెంట్ నెం:2
2. పసుపులేటి అనీల్ అనే అనీల్‌కుమార్ అనే అప్పారావు తండ్రి: ఆదినారాయణ,వయస్సు 36 సం॥లు, హిందూ, వ్యాపారం,డో.నెం.5-15, బిసి కాలనీ, గంగాలమ్మ గుడి దగ్గర, వలసపాకల, కాకినాడ రూరల్ మండలం
పై వ్యాజ్యంలో 2వ రెస్పాండెంటు కోర్టులో హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు ఎన్నిమార్లు నోటీసులు జారీ చేసినా కోర్టుకు హాజరు అగుటలేదు. కావున 2వ రెస్పాండెంట్ **ది.16-12-2025వ సం॥రం॥** తేదీని ఉదయం **10.30ని॥లకు** కోర్టువారి యెదుట వ్యక్తిగతంగా గాని, ప్లీడరుగారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును. కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము తెలియజేయడమైనది.
వాయిదా:16-12-2025
జి.డి. ప్రసన్నకుమార్
అడ్వకేట్, పిఠాపురం
సెల్: 9395389211

ప్రజా ప్రకటన
(PUBLIC NOTICE)
నా క్లయింట్ ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ తరపున మరియు వారి ఆదేశాల ప్రకారం, క్రింది విషయాలు ప్రజలకు తెలియజేయబడుచున్నవి.
లేటు చిన్నం రామకృష్ణ రెడ్డి గారు కుమారుడు శ్రీ చిన్నం సాయిబాబా రెడ్డి గారు హౌసింగ్ లోన్ కొరకు మా క్లయింట్ బ్యాంకుకు దరఖాస్తు చేసుకొని, భద్రతగా క్రింది వివరించిన ఆస్తిని సమర్పించారు.
సంబంధిత ఆస్తి
కాకినాడ నగరము, స్టేట్ గవర్నమెంట్ గెజిటెడ్ ఆఫీసర్స్ కో-ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ పరిధిలోని ప్లాట్ నెం. 154, (బ్లాక్ నెం. 8, వార్డు నెం. 2, టి.ఎస్. నెం. 48/1) గల స్థిరాస్తి.
లేటు శ్రీ.చిన్నం రామకృష్ణ రెడ్డి గారు, 1983 సంవత్సరంలో సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డ్ (CGWB) నుండి పొందిన హౌస్ బిల్డింగ్ అడ్వాన్స్ సందర్భంగా పై ఆస్తిని తనఖా పెట్టినట్లు మా క్లయింట్కు తెలిసింది. రుణం పూర్తిగా తిరిగి చెల్లించి, అసలు పత్రాలు తిరిగి అందుకున్నప్పటికీ, మూల తనఖా విడుదల (రిలీజ్) సంబంధిత రికార్డుల్లో నమోదు కాలేదని గమనించబడింది. కాబట్టి, పై ఆస్తిపై ఏ వ్యక్తి, శాఖ లేదా అధికార సంస్థ (CGWB సహా) తమకు ఏవైనా అభ్యంతరాలు, హక్కులు, లీన్లు లేదా క్లెయిమ్‌లు ఉన్నచో, ఈ పబ్లిక్ నోటీస్ ప్రచురణ తేదీ నుండి 7 (ఏడు) రోజుల లోపు వ్రాతపూర్వకంగా దిగువ సంతకందారునికి తెలియజేయవలసిందిగా అందరికి తెలియజేయడమైనది పై గడువులోగా ఎటువంటి అభ్యంతరాలు అందనియెడల, ప్రతిపాదిత తనఖాపై మరియు రుణ మంజూరులో ఎటువంటి అభ్యంతరాలు లేనట్లుగా (No Objection) భావించి, మా క్లయింట్ తగిన విధంగా ముందుకు సాగగలరు.
గాడేపల్లి వెంకట సత్యనారాయణ
న్యాయవాది, రామచంద్రపురం
సెల్.9440103654

పబ్లిక్ నోటీసు
నా క్లయింటు LIC-HFL రాజమండ్రి శాఖ ఇచ్చిన సంజాయిషి ప్రకారం ఏవన్మందికి తెలియజేయునది ఏమనగా ఈ దిగువ షెడ్యూలు ఆస్తిపై హౌసింగ్ లోన్ నిమిత్తం శ్రీ తాడ్డి చిన్నం నాయుడు S/o. జగ్గు నాయుడు మా క్లయింట్ వద్ద దరఖాస్తు చేసియున్నారు. సదరు ఆస్తి కొనుగోలు నిమిత్తం కందుల శ్రీనాథ్ వగైరాల నుండి విక్రయ అగ్రిమెంట్ ది.05-11-2025న పొందియున్నారు. శ్రీ కందుల శ్రీనాథ్ వగైరాల యొక్క ఒరిజినల్ లింక్ దస్తావేజు నెం.2907/1960 ది.25-07-1960 SRO రాజమండ్రి గల క్రయ దస్తావేజు పోయినది అని సదరు దస్తావేజు గురించి రాజమండ్రి ప్రకాష్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో కంప్లైంట్ ఇచ్చి Not Traced Out సర్టిఫికేట్‌ను 24-07-2017 వ తేదిన పొంది యున్నారు. కనుక ఈ దిగువ ఆస్తిపై ఎవరికైన అభ్యంతరములు ఉన్న యెడల 7రోజులలో లిఖిత పూర్వకంగా ఈ క్రింది అడ్రస్ వారికి తెలియపర్చవలెను.
షెడ్యూలు తూర్పుగోదావరి జిల్లా కడియం సబ్-రిజిస్ట్రారు వారి ఆఫీసులో చేరిన రాజమంహేంద్రవరం రూరల్, హుకుంపేట గ్రామ పంచాయితీకి చెందిన మోరంపూడి గ్రామం తాలూకు జి.మెరక ఆర్.యస్.నెం.33/1రుకు దర్మిలా సబ్-డివిజన్ కాబడిన ఆర్.యస్.నెం.33/1F పూరా య.1-74 సెంట్లు భూమిని ది. 09-02-2021 Pro. App.No. NLCR 012100152910 రుగా Land Convention చేయించి దరిమిలా రూడాగా వారిచే L.P.No.0074/023/1194/RUDA లే-అవుట్ చేయించిన ప్లాను దాఖలా ప్లాట్లులో ప్లాటు నెం.9రు చ.గ.296.72లు ఖాళీ స్థలమును హద్దులు. కొలతలు **తూర్పు:** అ 60-3లు లే అవుట్ ప్లాను దాఖలా 12 మీటర్లు వెడల్పు గల రోడ్డు, **దక్షిణం:** అ 41-7లు లే అవుట్ ప్లాను దాఖలా ప్లాటు నెం.10రు స్థలం, **పడమర:** అ 60-0లు లేఅవుట్ ప్లాను దాఖలా ప్లాటు నెం.8రు స్థలం, **ఉత్తరం:** అ 47-6లు లె అవుట్ ప్లాను దాఖలా 12 మీటర్లు వెడల్పు గల రోడ్డు సదరు హద్దుల మధ్య చ.గ.296.72లుకు చ.మీ.248.09ర్ల స్థలమున్నూ యిందలి తరుజల పాషాణాది మామూలు యాజిమెంటు హక్కులతో సహా.
P.N.V.S సురేంద్రరెడ్డి
అడ్వకేట్, ఇన్నీస్‌పేట, రాజమండ్రి
10-12-2025, సెల్.9848570002

మహారాజశ్రీ పెద్దాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
I.ANo.988/2025 in O.S.No.150/2016
Between:-
మల్లిడి సుబ్బిరెడ్డి ...పిటీషనరు/వాది
మరియు
అల్లం భద్రం వగైరా ...రెస్పాండెంట్స్/డిఫెండెంట్స్
టు:
కంతమణి కాశీవిశ్వేశ్వరరావు, తండ్రి. వెంకట నరసింహరావు, వ. 85 సం.లు, డోర్.నెం.80-20-6, జె.ఎల్. రోడ్డు, రాజమహేంద్రవరం, తూ॥గో॥జిల్లా.
పై నెంబరు దావా గ్రంథములో మిమ్ములను 6వ ప్రతివాదిగా చేర్చుమని ఈనెంబరు దాఖలా పిటీషనరు/వాది కోర్టులో పిటీషను దాఖలు చేయగా, మీరు నోటీసు తీసుకొననందున శ్రీ కోర్టు వారు మీకు పై నెంబరు గ్రంథములో నోటీసును పేపరు పబ్లికేషన్ ద్వారా జారీచేయించియున్నారు. పై నెంబరు కేసు పై కోర్టు వారి ఎదుట **ది.11-12-2025** వ సం॥రం తేదీకి వాయిదా ఉన్నది. కాబట్టి పై తేదీన ఉదయం **10.30** గంటల లగాయితు మీరు స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల మీ పరోక్షమున తీర్పు చెప్పబడునని ఇందుమూలముగా మీకు తెలియపరచడమైనది.
చిటికిన కనక దుర్గారావు
ది.5-12-2025 **చిటికిన చంద్రశేఖర్**
పెద్దాపురం అడ్వకేట్స్, పెద్దాపురం.

మహారాజశ్రీ పెద్దాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
E.P.No.22/2024 in O.S.No.162/2022
Between:-
గుబ్బల వెంకటరమణ ...డి.హెచ్.ఆర్.
మరియు
దుంగా అప్పన ...జె.డి.ఆర్.
టు:
జె.డి.ఆర్. దుంగ అప్పన్న, తండ్రి పైడియ్య, వ. 26 సం.లు, డోర్.నెం.1-420, సూరంపాలెం గ్రామం, గండేపల్లి మండలం.
పై నెంబరు ఇ.పి. గ్రంథములో శ్రీ కోర్టు వారు మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు జారీ చేసినప్పటికిన్నీ మీరు తీసుకొననందున మీకు పై నెంబరు ఇ.పి. గ్రంథములో శ్రీ కోర్టు వారు నోటీసును పేపరు పబ్లికేషన్ ద్వారా జారీ చేయించియున్నారు. పై నెంబరు ఇ.పి. గ్రంథము పై కోర్టు వారి ఎదుట **ది.15-12-2025**వ సం.రం తేదీకి వాయిదా అయివున్నది. కాబట్టి మీరు పై తేదీన ఉదయం **10:30** గంటల లగాయితు మీరు స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల మీ పరోక్షమున తీర్పు చెప్పబడునని ఇందుమూలముగా మీకు తెలియపరచడమైనది.
చిటికిన కనక దుర్గారావు
ది.4-12-2025 **చిటికిన చంద్రశేఖర్**
పెద్దాపురం అడ్వకేట్స్, పెద్దాపురం.